# ది శ్రీ రామ్ అకాడమీ పాఠశాల అక్రమ నిర్మాణాలు తొలిగించాలి


## జి.వో. 111 ఉల్లంఘించి చంద్రకుంట చెరువును ఆక్రమించి నిర్మిస్తున్నట్టు వెల్లడి

- ప్రజావాణిలో సీఎంసీ కమిషనర్ సృజనకు డిడి9 వార్త పిర్యాదు
- జి.ఓ. 111 ఉల్లంఘించి చంద్రకుంట చెరువును ఆక్రమించి నిర్మిస్తున్నట్టు వెల్లడి
- అన్యాక్రాంతమవుతున్న కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములను పరిరక్షించాలని డిమాండ్









CORE URBAN REGION ECONOMY(CURE)

GrievanceAcknowledgement

| Citizen Details | | Grievance & Officer Details | |
|---|---|---|---|
| Name: | T Anjaneyulu | Grievance ID: | 607265973090 |
| Grievance Mode: | PRAJAVANI | Date & Time: | 06-07-2026 11:14:49 |
| Zone: | 10 - Serilingampally | Zone: | 10 - Serilingampally |
| Circle: | 45 - Narsingi | Circle: | 45 - Narsingi |
| Ward: | 124 - Narsingi | Ward: | 124 - Narsingi |
| Address/Location: | N/A | Category: | Unauthorized Construction |
| Citizen Mobile No: | 7013974008 | Department: | Town Planning |
| ID Proof Type: | N/A | Assigned Officer: | N.PRASEEDHA |
| ID Proof Number: | N/A | Officer Contact: | ACP(9704918716) |
| | | Status: | success |

Gist of Complaint: Request for demolition of illegal construction of the Sriram Academy in violation of G.O. 111 under Narsingi and removal of 10 cottage and large illegal shed at Mekalagadda Village

Thank You









**హైదరాబాద్,జూలై 07,(డిడి9 వార్త):**

నార్సింగి సర్కిల్ 45 లోని గౌలిదొడ్డి వార్డ్ నంబర్ 2 లో 111 జివో ఉల్లంఘించి 30 వేల చదరపు గజాల విస్తీర్ణంలో చంద్రుకుంట చెరువుని ఆక్రమించి నిర్మిస్తున్న ది శ్రీరామ్ అకాడమీ పాఠశాల నిర్మాణాలను తొలిగించి ప్రభుత్వ సంపదను కాపాడాలని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ సృజనకు ప్రజావాణి కార్యక్రమంలో డీడీ9 వార్త ప్రతినిధి తోట అంజనేయులు సోమవారం ఫిర్యాదు చేశారు.

జి.ఓ. 111 పరిధిలో మేకలగడ్డ వద్ద నిర్మిస్తున్న 10 కాటేజీలు, భారీ షెడ్లపై సైతం చర్యలు తీసుకోవాలి అలాగే జనవాద మేకలగడ్డ గ్రామంలో ఫియాస్టా ఎదురుగా జి.ఓ. 111 పరిధిలో సుమారు పది కాటేజీలు నిర్మిస్తున్నారని, ఫియాస్టా దాటిన తర్వాత మరో భారీ షెడ్ నిర్మాణం కొనసాగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే కాకుండా, జనవాడ-శంకర్‌పల్లి రహదారిలో రోస్ట్ క్రంచ్ కేఫ్ సమీపంలో సిల్వర్ రీస్ట్రీట్ పక్కన భారీ షెడ్ (దాబా), మోకిల పోలీస్ స్టేషన్‌కు ముందు ప్రధాన రహదారి పక్కన భారీ ఫంక్షన్ హాల్, కేఫ్ జో సమీపంలో సిల్వర్ వుడ్ వెనుక నాలాను ఆక్రమించి నిర్మిస్తున్న షెడ్లు కూడా జి.ఓ. 111 ఉల్లంఘనల కింద విచారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను పరిరక్షించి హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాలకు తాగునీటి భద్రత కల్పించడమే జి.ఓ. 111 ప్రధాన ఉద్దేశమని, అలాంటి ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు కొనసాగితే భవిష్యత్తులో తీవ్రమైన పర్యావరణ, ప్రజా ప్రయోజన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

జి.ఓ. 111 నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో నిర్మాణాలు జరిగి ఉంటే వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సృజనకు సమర్పించిన వినతిపత్రంలో తోట అంజనేయులు కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై తిరుగు బాటుకు సిద్ధం అవండి

- కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల పక్షం కాదు లంబాడీల పక్షం అని తెలి పోయింది

**తాడ్వాయి మండలం జూలై 06 డిడి9 వార్త**

జూన్ 30 గడువును పరిగణలోకి తీసుకోని ప్రభుత్వం యుద్ధం తప్ప వేరే మార్గం లేదు తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ పిలుపు ఆదివాసీల అస్తిత్వం కోసమే పోరాటాలను ఉధృతం చేయటం కోసమే కొమరం భీం యువ సైన్యం ఏర్పాటు కాంగ్రెస్, బిఆర్ ఎస్, బీజేపీ, ఏ రాజకీయ పార్టీ ఆదివాసీల పక్షాన లేదు మరి మనమెందుకు పార్టీల జెండాలు మోస్తున్నాం ఆదివాసి సమాజం ఆలోచన చేయాలి ఆదివాసీలము అవివేకులం, అనాగరికులం మైనార్టీ ఓట్లు ఓటు చైతన్యం లేదు అని మా సమస్యల పరిష్కారం వైపు ఆలోచన చేయటం లేదు పిడికెడంత ఉన్న మీరు ఏం చేస్తారు అన్న లంబాడీల వైపు ఉన్న రాష్ట్ర ప్రభుత్వంకి ఆదివాసీలము పిడికిలి బిగిస్తే ఊపిరి ఆడక ఆదివాసీలు లేకుంటే మాకు బతుకు లేదు అనే రోజులు తీసుకు వస్తాము ఇది అంతిమ యుద్ధం అవ్వాలి ఈ యుద్ధం ఆదివాసీలను రక్షించాలి లంబాడీల సమస్యకు,పోడు భూముల సమస్యకు,ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాల సమస్యకు 5వ షెడ్యూల్ రక్షణకు ఆదివాసీ హక్కులు చట్టాల అమలుకు ఒక మార్గం అవ్వాలి ఆదివాసీల కోసం మేము సైతం అన్న వారు పోరు బాటలో కలిసి రండి ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ తెలంగాణ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. మైపతి అరుణ్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం సుధాకర్కు డిమెత తిరుపతి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్కు క్తి రాజు పూర్క బాబురావు గుర్రాల రవీందర్ పాల్గొన్నారు.





# ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలి: కడియం శ్రీహరి

**జనగామ జులై 6(డిడి 9వార్త)బ్యూరో**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ దేవాలయాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. దేవాదాయ శాఖ కమిషనర్‌తో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆలయాల అభివృద్ధి, భూముల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జీడికల్, నవాబ్‌పేట, చిల్పూర్, స్టేషన్ ఘనపూర్, మల్లికుదుర్ల దేవాలయాలకు ప్రత్యేక మాస్టర్ ప్లాన్‌లు రూపొందించి, నెల రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని కోరారు. ఆలయ భూముల సర్వే, మార్కింగ్ చేపట్టి ఆక్రమణలను తొలగించాలని, భక్తుల అవసరాలకు అనుగుణంగా కల్యాణ మండపాలు, అతిథి గృహాలు, టాయిలెట్లు, అన్నదాన సత్రాలు, రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు.



# విద్యారంగ సేవలకు గుర్తింపుగా అంబటి శాంతయ్యకు ఘన సన్మానం

**చింతకాని,జూలై 06,(డీడీ9 వార్త):**

నాలుగు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్యను సీపీఎం నాయకులు ఘనంగా సన్మానించారు. నాగులవంచలోని వీవీసీ కళ్యాణ మండపంలో నిర్వహించిన సీపీఎం శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, విలువలు పెంపొందించడంలో అంబటి శాంతయ్య విశేష కృషి చేశారని కొనియాడారు. విద్యా సేవలను గుర్తించి సమాజం గౌరవించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి సేవలందించిన వ్యక్తులు యువతకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కళ్యాణపు వెంకటేశ్వర్లు, సీపీఎం డివిజన్, మండల నాయకులతో పాటు తోటకూరి వెంకటనరసయ్య, ఆలస్యం రవి, రౌతు అప్పారావు, కందరబొయిన కొండలరావు, మేరా సాహెబ్, అన్నెగాని వీరబాబు, సామినేని అప్పారావు, కన్నెగాని కృష్ణ, అంబటి ఖాదర్, మర్రి శ్రీను ,కంభం శ్రీను, హుస్సేన్ సాహెబ్,యరదేశి నరసింహారావు,లింగం సైదులు తదితరులు పాల్గొన్నారు.





# ముంపు ప్రాంత ఆదివాసులకు ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించాలి..

**జూలై06 డిడి9 వార్త వెంకటాపురం.**




గోదావరి ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి కుటుంబాలకు ప్రభుత్వ స్థలాల్లో ఇంటి స్థలాలు కేటాయించి, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని తెలంగాణ భూమి పుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పూనెం రామచంద్రరావు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ములుగు జిల్లా ప్రజాదర్బార్‌లో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం పూనెం రామచంద్రరావు మాట్లాడుతూ, వెంకటాపురం మండలం ఉప్పేడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కోయబస్తగూడెం, తూర్పన్నగూడెం గ్రామాల ఆదివాసి కుటుంబాలు ప్రతి ఏడాది గోదావరి వరదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వరదల సమయంలో ఇళ్లలోకి నీరు చేరడంతో రాత్రివేళలు తేళ్లు, పాముల భయంతో ప్రాణ భయంతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాలెం ప్రాజెక్టు గండి తెగిపోవడంతో ఈ గ్రామాలు రెండుసార్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని గుర్తు చేశారు. అందువల్ల అధికారులు తక్షణమే స్పందించి, ముంపు ప్రభావిత కోయబస్తగూడెం, తూర్పన్నగూడెం గ్రామాల ఆదివాసి కుటుంబాలకు సురక్షిత ప్రాంతంలో ప్రభుత్వ భూమిని కేటాయించి ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఉండం రామచంద్ర ప్రసాద్, పూనెం సాయిచరణ్, తురస సూరిబాబు, తురస రాజు,తురస విజయ,తురస ఆదిలక్ష్మి,మెచ్చ విజయ, తురస విజయలక్ష్మి,గగ్గూరు నాగలక్ష్మి,కనితి అనసూర్య,కొట్టం పార్వతి,తురస సావిత్రి,మొర్రం జానకిరామ్,జజ్జ రవి తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరం ప్రాథమిక పాఠశాల వద్ద మరియు అంగన్వాడి వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి

- భద్రాచలం రోడ్లు భవనాల శాఖ డీఈ కి వినతి పత్రం అందజేసిన పర్ణశాల సర్పంచ్ వాగే ఖాదర్ బాబు

**జులై 6 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ లో గల సీతానగరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రం వద్ద మరియు పెద్ద బండ్రేవు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని పర్ణశాల సర్పంచ్ వాగే ఖాదర్ కోరారు. పాఠశాలల వద్ద అంగన్వాడీల వద్ద చిన్న పిల్లలు రోడ్లు దాటడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భద్రాచలం చర్ల ప్రధాన రహదారి కావడంతో ఇసుక లారీలు మరియు ఇతర వాహనాలు అతి స్పీడుగా వెళ్తున్న సందర్భంలో పిల్లలు రోడ్లు దాటడానికి భయపడుతున్నారని పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పర్ణశాల సర్పంచ్ వాగే ఖాదర్ బాబుకి విన్నవించిన సందర్భంలో వెంటనే స్పందించిన పర్ణశాల సర్పంచ్ భద్రాచలం రోడ్లు భవనాల శాఖ డీఈకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల సర్పంచ్ వాగే ఖాదర్ బాబుతో పాటు మాజీ సర్పంచులు కొమరం దామోదర్ రావు చాట్ల మిత్ర పాల్గొన్నారు



పర్ణశాల గ్రామ పంచాయి
దుమ్ముగూడెం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - తెలం
సర్పంచ్:- వాగె ఖాధర్ బాబు
సెల్:

ది:- 06-07-20

దరఖాస్తు

శ్రీయుత గౌరవనీయులైన డి.ఈ రోడ్లు భవనాల శాఖ భద్రాచలం గారికి

ఆర్యా!

విషయం: సీతానగరం, ప్రాథమిక పాఠశాలల , అంగన్వాడి కేంద్రాల, పెద్ద బండి రేవు పాఠశాల వద్ద స్పీడు బ్రేకర్స్ మరియు బోర్డులను ఏర్పాటు చేయుట కొరకు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ పరిధి సీతానగరం గ్రామంలో భద్రాచలం చర్ల ప్రధాన రహదారి పక్కనే ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు ఉన్నవి ఈ పాఠశాలలకు విద్యార్థులు చిన్నారులు ప్రతి రోజు పాఠశాలలకు వచ్చి వెళ్తుంటారు ఈ క్రమంలో ఇసుక లారీలు ఇతర వాహనాలు పర్ణశాల పుణ్యక్షేత్రానికి వచ్చి వెళ్లే వాహనాలతో రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. కారణంగా విద్యార్థులు చిన్నారులు రోడ్డు దాటాలన్నా, రోడ్డు పక్కనుండి నడవాలన్నా ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురి అయ్యే పరిస్థితి నిత్యం జరుగుతుంది. కావున తమరు శాఖ ద్వారా ఈ రెండు పాఠశాలలకు స్పీడ్ బ్రేకర్లు, బోర్డులను ఏర్పాటు చేయగలరని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాము

ఇట్లు
వాగె. ఖాదర్ బాబు

OPPO A79 5G

This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500201. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.